క్లుప్తంగా

ఘనంగా లయన్ అంజయ్య పుట్టినరోజు వేడుకలు



జనగామ: జనగామ లయన్స్ క్లబ్ పితామహు డు కాసం అంజయ్య పుట్టినరోజు వేడుకలను లయన్స్ జనగామ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. చంపక్‌హిల్స్ మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం ఆవరణలో అంజయ్య ఆధ్వ ర్యంలో ఉచిత అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు లయన్స్ క్లబ్ సభ్యులు కేక్‌కట్ చేసి, పూలమొక్కను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ జైన రమేష్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామలో 9 మంది కొత్త సభ్యులు ఆనంద్, మహంకాళి శివనారాయణ, కసాబు రాజేష్, మహేశ్వరం బద్రినాథ్, దోర్నాల రమేష్, మద్ది రవి కిరణ్‌రెడ్డి, పల్లా తిరుపతిరెడ్డి, నిడిగొండ శ్రీధర్, బోనగిరి మల్లికార్జున్‌ను చేర్పించారు. లయన్స్ తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, మాచర్ల భిక్షపతి, కృష్ణ జీవన్ బజాజ్, గంగిశెట్టి ప్రమోద్, పజ్జూరి గోపయ్య, పజ్జూరి జయహరి, వెంకట నారాయణ, తీరుపల్లి కృష్ణా రెడ్డి, మర్యాల అశోక్, కశాబు రాజేష్, ఆదుర్తి శ్రీనివాస్‌రావు, సురేష్, శివ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

అనాథ వృద్ధాశ్రమంలో ట్రాన్స్‌జెండర్..



జనగామ: ట్రాన్స్ జెండర్ మోత్కూరి అశ్విత పుట్టినరోజు పురస్కరించుకుని పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంతో పాటు రైల్వే స్టేషన్ ఏరియాలో శనివారం అన్నదానం నిర్వహించారు. అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ట్రాన్స్‌జెండర్ల అధ్యక్షురాలు ఓరుగంటి ఉష, సంధ్య, ఆకాంక్ష, నిత్య అనాథలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్‌రాజ్, టీం సభ్యులు సల్ల మహేష్, మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, మోత్కూరి అశ్వితను సత్కరించారు.

క్రీడలతో స్నేహభావం

జనగామ రూరల్: క్రీడలతో యువతలో స్నేహభావంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని వరంగల్ -హైదరాబాద్ జాతీయ రహదారి-163 ఖిలాషాపూర్ క్రాస్ వద్ద అండర్ పాస్ లేదా యూటర్న్ ఏర్పాటుపై శనివారం హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మండల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రభారి కేవీఎల్ఎన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, రాజు, రవీందర్, నాగన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

సన్మానం



చిల్పూరు: మండలంలోని నష్కల్, తీగలతండా, రాజవరం, మల్కాపూర్, కొండాపూర్, లింగంపల్లి, పత్తేపూర్, పల్లగుట్ట, వంగాలపల్లిల్లో శనివారం మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ప్రత్యేకాధికారులు ఎంపీఓ మధుసూదన్, హెచ్ఎం గోవర్ధన్, కార్నేలియస్, ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్‌రెడ్డి, పీఆర్ఏఈ నరేష్‌బాబు, డీటీ విమల, కర్ణకంటి స్వప్న, మాలోత్ లక్ష్మి, మారేపల్లి తిరుమల, కొంగరి రవి, బబ్బుల వంశి, లోడెం రజిత, కౌడ సంపత్, ఏదునూరి రవీందర్, కంకటి రాజన్న, రూప్లానాయక్, బొట్టు మానస, అరూరి ప్రనితప్రదీప్, కార్యదర్శులు స్నేహ, హైమావతి, విమల, పన్నీరు మదుసూధన్, శ్రీకాంత్, హరిప్రసాద్, బాపునాయక్ తదితరులు ఉన్నారు.

దూడ మృతి

తరిగొప్పుల: గుర్తు తెలియని అడవి జంతువు దాడిలో దూడ మృతి చెందింది. మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన జొన్నగోని రాజు పశువుల పాకపై శనివారం గుర్తు తెలియని జంతువు దాడి చేసింది. అక్కడున్న దూడను హతమార్చింది. పొట్ట భాగం వద్ద దాడి చేసి గాయపరచడంతో దూడ పేగులు, అవయవాలు బయటకు రావడంతో దూడ మృతిచెందింది. ఇటీవల మండల పరిధిలోని పలు గ్రామాల్లో గుర్తుతెలియని జంతువు పలు దూడలను హతమారుస్తుండడంతో రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి దూడలను హతమార్చుతున్న జంతువును బంధించాలని కోరుతున్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే ప్రజ్ఞోత్సవ పోటీలు



జనగామ రూరల్: మాట్లాడుతున్న డీఈఓ రాము



చిల్పూరు: బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న నోడల్ అధికారి కొమురయ్య

కొడకండ్ల: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే ప్రజ్ఞోత్సవ పోటీలు నిర్వహించామని జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ప్రజ్ఞోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కార్యక్రమాన్ని నిర్వహించామని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, ఎంఎస్ఓ గ్రేస్‌కే జీయారాణి, కాంప్లెక్స్ హెచ్ఎం రజియాబేగం, ఆర్పీలు సుధాకర్, అనీల్, ఉమేష్, సంధ్యారాణి, ప్రవీణ్, సహోదర్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవ పోటీలు దోహదపడతాయని డీఈఓ కె.రాము అన్నారు. మండల స్థాయి ప్రజ్ఞోత్సవాలు శనివారం మండలంలోని పసరమడ్ల యూపీఎస్‌లో మండల నోడల్ అధికారి వంగాల రాజేందర్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేకల కళింగరాజు, డీఈఓ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు పలు అంశాలపై పట్టు సాధించాలని అన్నారు. క్రీడలు, పాటలు, ఉపన్యాసం, చిత్రలేఖనం వంటి వాటిపై ఆసక్తి పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు 11 అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డీసీఈబీ చంద్రబాను, శ్రీనివాస్‌రావు, రామరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞోత్సవాలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం

లింగాలఘణపురం : పాఠశాలల్లో నిర్వహించే ప్రజ్ఞోత్సవాలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొంది పోటీతత్వం పెరుగుతుందని డీఈఓ రాము అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 40 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. జిల్లా అకాడమిక్ అధికారి శ్రీనివాస్, డీసీఈబీ చైర్మన్ చంద్రబాను, కార్యదర్శి రామరాజు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాము అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో మండల స్థాయి ప్రజ్ఞోత్సవ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమి స్థాయి విద్యార్థులు చేసిన బృంద నృత్యాలు, పాటలు, డ్రాయింగ్ పోటీల్లో 11 విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. డీసీఈబీ కార్యదర్శి చంద్రభాను, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి బి.శ్రీనివాస్, రామరాజు, మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, హెచ్ఎం శోభారాణి, వెంకటేశ్వరులు, మరియా, జతృత, ఇమ్మడి అశోక్, రాజిరెడ్డి, తండ మల్లయ్య, గిరిధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు ప్రజ్ఞోత్సవ పోటీలను నిర్వహించామని విద్యాశాఖ మండల నోడల్ అధికారి కొమురయ్య అన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్‌లో మండలస్థాయి ప్రజ్ఞోత్సవ పోటీలను జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో శనివారం నిర్వహించారు. విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, రీడింగ్, రైటింగ్, గ్రూపు డాన్స్, సోలో డాన్స్, క్విజ్ తదితర పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞోత్సవ పోటీల్లో విద్యార్థులు మంచి ప్రతిభ చూపారని, మరింతగా ప్రతిభపాటవాలను పెంపొందించుకోవాలన్నారు. ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎంలు ప్రవీణ్‌కుమార్, శారోన్, ఆర్పీలు రాజేందర్, దేవేందర్, మంజుల, వేణుగోపాల్, ప్రమోద్‌రెడ్డి, సదామోహన్, మల్లారెడ్డి, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, రమేష్, లవన్, జ్యోతి, వెంకటేశ్వర్లు, శ్రీలత ఉన్నారు.



బచ్చన్నపేట: ప్రజ్ఞోత్సవంలో అధికారులు



తరిగొప్పుల: బహుమతులు ఇస్తున్న రామచంద్రం

పాఠశాలల్లో ప్రజ్ఞోత్సవాలు

తరిగొప్పుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి వాంకర్ రామచంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రజ్ఞోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పాటలు, ఆటలు, చిత్రలేఖనం, నాటికల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనభరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాంచంద్రం మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతీ సంవత్సరం ప్రభుత్వం ప్రజ్ఞోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్, యూపీపీఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిల్పూరు: ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకే మండల స్థాయి ప్రజ్ఞోత్సవ పోటీలని మండల నోడల్ అధికారి, పోటీల కన్వీనర్ గోవర్ధన్ అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండలంలోని 26 పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వతరగతి వరకు చదివే విద్యార్థులకు పలు అంశాలపై పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు దాత పెద్ది వెంకటనారాయణగౌడ్ పంపిన బహుమతులను అందజేశారు. కోకన్వీనర్ హెచ్ఎం సంపత్, పూంద్రు శ్రీదేవి, దారం శ్రీనివాస్, నర్సింహారెడ్డి పాల్గొనగా జడ్జీలుగా సంజీవరావు, బి.లక్ష్మి, జేబేద వ్యవహరించారు.

బచ్చన్నపేట: మండల పరిధిలో పలు పాఠశాల విద్యార్థులకు మండలకేంద్రంలో ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రజ్ఞోత్సవ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా 11 అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి మూర్తి, ప్రధానోపాధ్యాయులు నీలవ వేణు, కృష్ణమోహన్, సంధ్యారాణి, శ్యామోహన్, రఘుమూర్తి, సురేష్, పరుశరాములు, సత్యవర్ధన్, సదుణాచారి పాల్గొన్నారు.

ప్రాథమిక సామర్థ్యాలు భవిష్యత్‌కు తోడ్పాటు

దేవరుప్పుల: ప్రాథమిక విద్యార్థుల్లోని సామర్థ్యాలు భవిష్యత్‌లో తోడ్పాటు అందిస్తాయని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి మౌలిక భాషా గణిత సామర్థ్యాల (ఎఫ్ఎల్ఎన్)లపై 200 మంది విద్యార్థులు పోటీపడి తమ ప్రదర్శనలతో ప్రతిభ కనబర్చారు. మండల నోడల్ అధికారి సిహెచ్ ఉపేందర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు శ్రీలత, రాజారెడ్డి, హెచ్ఎంలు అంబటి అంజయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్‌టెస్ట్ జిల్లా స్థాయి విజేత సాయిమన్విత



కొడకండ్ల: సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మండలకేంద్రానికి చెందిన సాయిమన్విత జిల్లా స్థాయి విజేతగా నిలిచింది. స్థానిక టీఎస్ఆర్ఎస్‌లో చదువుతున్న ఆమె జిల్లా టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ప్రతిభను చాటి జిల్లాస్థాయి ప్రథమ బహుమతి పొందింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, అధ్యాపకులు సాయిమన్వితను అభినందించారు.

అద్వానీకి భారతరత్న హర్షణీయం

జనగామ: దేశాభివృద్ధిలో ముఖ్యభూమిక పోషించిన అద్వానీకి దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న రావడం హర్షణీయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాటి బీరప్ప అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అద్వానీకి భారతరత్న అన్ని విధాల కరెక్టే అన్నారు. దీంతో ఆ పురస్కారానికే గౌరవం పెరిగిందన్నారు.

ఎంపీ టికెట్ల కోసం దరఖాస్తులు





న్యాయవాది రవీందర్‌రెడ్డి, అమృతరావు

జనగామ/స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ నుంచి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిత్వం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు కోమటిరెడ్డి చంద్ర పవన్‌రెడ్డి తరఫున న్యాయవాది ఇ.రవీందర్‌రెడ్డి శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశారు. ఆయన వెంట జనగామ, యాదాద్రి జిల్లాల నాయకులు ఉన్నారు. అలాగే వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని కోరుతూ ఘన్‌పూర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంగారపు అమృతరావు దరఖాస్తు చేసుకున్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

బచ్చన్నపేట: ఖమ్మంలో ఈనెల 11, 12 తేదీల్లో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు బందారం లక్ష్మయ్య పిలుపు నిచ్చారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆవిష్కరించి మాట్లాడారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, మండల నోడల్ అధికారి డీవీఎల్ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు వేణు, కృష్ణమోహన్, సంధ్యారాణి, ఎండీ.అంకుషావళి, యాదగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని మండల నోడల్ అధికారి, రాజవరం హెచ్ఎం గోవర్ధన్ అన్నారు. మండలంలోని పల్లగుట్ట ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు నర్సింహారెడ్డి, సంపత్, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, రోటరీ క్లబ్ సెక్రటరీ దారం శ్రీనివాస్, శ్రీదేవి, శోభారాణి, స్వరూప, పూర్ణచందర్, విజేందర్, అంజనీదేవి, సీఆర్పీ భాగ్య పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

రఘునాథపల్లి: ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఖిలాషాపూర్, జనగామ ఆబాద్ పూర్వ అధ్యక్షుడు పబ్బా చంద్రశేఖర్ సౌజన్యంతో విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఖిలాషాపూర్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కుమార్, హెచ్ఎం భగవాన్‌రెడ్డి, భాష్యం రఘు, కృష్ణజీవన్ పాల్గొన్నారు.



ప్లేట్లు, గ్లాసులతో విద్యార్థులు

అంగన్‌వాడీల్లో అన్నప్రాసన



అన్నప్రాసన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు

రఘునాథపల్లి: మండలంలోని శ్రీమన్నారాయణపురం సీబీఈలో భాగంగా శనివారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. శిశువుకు 6నెలలు నిండిన వెంటనే పోషకాహారం అందించాలని అన్నారు. ఎంపీటీసీ తూడి విజయ, డాక్టర్ సౌజన్య, ఏఎన్ఎం నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, భారతి, విజయ, సునంద పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలి

బచ్చన్నపేట: అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ సూచించారు. శనివారం మండలంలోని తమ్మడపల్లిలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. పనులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. పంచాయతీ కార్యదర్శి సౌజన్య పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలు

పాలకుర్తి టౌన్/పాలకుర్తి/కొడకండ్ల/దేవరుప్పుల: ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పార్టీ శ్రేణులు కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనువరాలు చిట్యాల సంధ్యారాణితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే పలు మండల కేంద్రాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్, ధరావత్ సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్, సోమనర్సయ్య, అమరేందర్‌రెడ్డి, నల్ల శ్రీరాములు, తోటకూరి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, ఉప్పుల సురేష్‌బాబు, రెడ్డిరాజుల రమేష్, పాండు, పరీదుల భాస్కర్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఝాన్సీరెడ్డి, సంధ్యారాణి

సోషల్ టాలెంట్ స్టేట్‌మీట్‌కు అనూష ఎంపిక



దేవరుప్పుల: తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ప్రతిభా పరీక్షకు పెద్దమడూరు హైస్కూల్ విద్యార్థిని జి.అనూష ఎంపికైంది. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్టులో అనూష మొదటి స్థానం నిలిచి రూ.3 వేల నగదుతోపాటు జ్ఞాపికను పొందింది. స్టేట్‌మీట్‌కు ఎంపికకావడంపై హెచ్ఎం సుచిత్ర, గైడ్ టీచర్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు రవికాంత్, రాజేందర్, భద్రయ్య, తిరుమలదేవి, శ్యామల, వాణిశ్రీ అభినందనలు తెలిపారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

బచ్చన్నపేట/జఫర్‌గఢ్/తరిగొప్పుల: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు నమోదుపై బీజేపీ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రులకు ఓటరు నమోదు పత్రాలను అందజేశారు. 2020 నవంబర్ 20వ తేదీకి ముందు డిగ్రీ పూర్తిచేసుకున్న పట్ట భద్రులు ఈనెల 6వ తేదీలోగా ఓటరుగా హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సద్ది సోమిరెడ్డి, ఆవుల శ్రీనివాస్, బుర్ర తిరుపతిగౌడ్, అబ్బర బోయిన యాకస్వామి, ఇల్లందుల సారయ్య, మినలాపురం జలేందర్, దాసం భాస్కర్, కనుకయ్య, ఏడెల్లి రాంనర్సింహారెడ్డి, కొన్నె రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మాజీ ఎంపీటీసీ గట్టు రమాదేవిరమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 20 మంది మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు టీపీసీసీ

సంక్షిప్త సమాచారం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిర మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ పేదలు, మహిళల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. ఎంపీటీసీ సింగపురం దయాకర్, నాయకులు పాల్గొన్నారు.

ఇందిరను కలిసిన నాయకులు

చిల్పూరు: కొండాపూర్, నష్కల్ గ్రామాలకు చెందిన నాయకులు హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరను శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, కూరపాటి సాంబయ్య, పుట్ట రాజు, గణేష్, యాదయ్య, యాదగిరి, బాబా, వేణు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

బచ్చన్నపేట: మండంలోని కేసిరెడ్డిపల్లికి చెందిన దామెర కల్పన, మాధవి, స్వప్న తమ తండ్రి లక్ష్మయ్య జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ. 10 వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టంతో కాకుండా విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్న ఊరికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట: చేర్యాల నియోజకవర్గ కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని అధ్యక్షతన శనివారం ఆవిష్కరించారు. నాయకులు జంగిలి యాదగిరి, అందె బీరయ్య, కమల్ల అనిల్, మీసా సత్యనారాయణ, అందె అశోక్ పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

పాలకుర్తిటౌన్: గుడుంబా తయారీకి వినియోగించే నిషేధిత నల్లబెల్లం అక్రమ రవాణా చేస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి.సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిటెండెంట్ ఆర్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శనివారం మండలంలోని శాతాపురం క్రాస్ రోడ్‌లో రూట్ వాచ్ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ముత్యాలమ్మ తండాకు చెందిన గుగులోత్ రమేష్‌కు చెందిన బొలెరో వాహనం ఆ వైపుగా వెళ్తుండగా అనుమానంతో ఎక్సైజ్ సిబ్బంది తనిఖీ చేశారు. వాహనంలో 40 క్వింటాళ్ల నల్లబెల్లం, 100 కిలోల పటిక, 20 లీటర్ల నాటు సారా లభ్యమైంది. రమేష్‌ను అదుపులోకి తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. నిందితుడు గుడుంబా తయారీ పదార్థాలను ఏపీలోని చిత్తూరు జిల్లా నుంచి కొనుగోలు చేసి ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు గత కొంత కాలంగా సరఫరా చేస్తున్నట్లు తేలిందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై మధువర్మ, సిబ్బంది రవీందర్, కరుణాకర్, సంజీవరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దేవరుప్పుల: మండల కేంద్రంతోపాటు కామారెడ్డి గూడెంలో నేడు(ఆదివారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ సుధాకర్ తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి ఇరు గ్రామాల్లో విద్యుత్‌లైన్‌ల పునరుద్ధరణతో కలిగే విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

జెడ్పీ మాక్ సర్వసభ్య సమావేశం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో మాక్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని విద్యార్థులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా, జిల్లా ప్రాదేశిక సభ్యులుగా, వివిధ శాఖల ఉన్నతాధికారులుగా వ్యవహరించారు. ముఖ్యంగా చైర్మన్ మేడారం జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో చర్చించి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో పాటు పలు అంశాలకు సంబంధించి తీర్మానాలు సమావేశంలో ప్రవేశపెట్టారు. కాగా, సమావేశంలో ప్రతిభను కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న, ఉపాధ్యాయినులు అభినందించారు.



మాక్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

స్వయంపాలన దినోత్సవం

పాలకుర్తి: మండలంలోని చెన్నూరులో మహర్షి విద్యా మందిర్‌లో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా ఎన్.స్పందన, కరస్పాండెంట్‌గా బి.దర్గాభవాని, డీఈఓగా వినయ్, డిప్యూటీ డీఈఓగా భార్గవ్, ఎంఈఓగా స్వాతిక్, విద్యాశాఖ మంత్రిగా కె.మనీష్‌రెడ్డి వ్యవహరించారు. కాగా ప్రతిభకనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ పి.వెంకటాచారి, కరస్పాండెంట్ జి.నరేందర్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

